# NSS Special Camp: March-2018 Complete Report


## Day-1: (08/03/2018) Thursday

### Activity: Inauguration & Awareness Program on "How to get good marks in SSC Exams"

On 08-03-2018 (Day-1), As part of NSS Special Camp, NSS Unit conducted an Awareness talk on "External Exam Assessment" and Guidance Program on "How to get Good Marks "for X Class Students of Girls High School, Mylavaram. College Principal Dr.K.Appa Rao guided the students about External Exam Assessment and advised the school students about how to get good marks in the public exams.Mr.P.Ashok Reddy instructed the students about the cautions required during public exams, explainded the courses after 10th Class and advised the healthy tips during exams.Smt.Sudha Rani, Incharge Head Mistress of the school and other teachers were attended.NSS Student Volunteers shared their experiences with students.




Dr.K.Appa Rao,Principal guiding the students about External Exam Assessment



Dr.K.Appa Rao,Principal motivational speech during the program




Mr.P.Ashok Reddy, NSS Programme Officer advising the students



Attendees of the Awareness Program



Attendees of the Awareness Program

**Press Clippings (Day-1)**

# ప్రణాళికాబద్ధంగా చదివితే ఉత్తమ ఫలితాలు



విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ అప్పారావు

**మైలవరం, మార్చి 8 (ప్రభన్యూస్) :** విద్యార్థులు క్రమ శిక్షణతోను ప్రణాళికాబద్ధంగా చదువుకుంటే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. కె అప్పారావు సూచించారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్షా విధానంలో మెళకువలు, మంచి ఫలితాలు సాధించటం అనే అంశంపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ అప్పారావు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ చదువుకుంటేనే ఆర్థికంగా, సామాజికంగా ఎదిగే అవకాశం వుంటుందని విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా వినాలని సూచించారు. మనసు ప్రశాంతంగా వుంచుకుంటే చదివిన వాటిని బాగా గుర్తుంచుకునే అవకాశం వుంటుందని పరీక్షలు వ్రాయగలుగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం అధికారి పి అశోక్‌రెడ్డి, ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు ఎస్ సుధారాణి, అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

Fri, 09 March 2018
epaper.prabhanews.com//c/26875355

**Day 2: (09/03/2018) Friday**

**Activity: Awareness Program on "Helmet Usage and Prevention of Road Accidents"**

On 09-03-2018, As part of NSS Special Camp-Day2, NSS Unit conducted an Awareness Program on "Helmet Usage and Prevention of Road Accidents "among public of Mylavaram in association with Mylavaram Police department. Principal, Dr.K.Appa Rao guided the public about helmet usage and advised the public about the benefits of helmet usage during driving.Mr.P.Ashok Reddy instructed the public about the cautions required during driving and explained the public by distributing the pamphlets.Mr.G.Rama Krishna, Sub-Inspector of police,Mylavaram and other police staff were attended and cooperated towards smooth conduction of the event.NSS Student Volunteers distributed the pamphlets and rose flowers for the people those who not carried the helmet.


Dr.K.Appa Rao, Principal guiding the students towrds activity



Principal,NSS programme Officer and SI,Mylavaram along with NSS Volunteers



NSS Volunteers of the Program



Distributing the pamphlets and flowers during the program


Distributing the pamphlets and flowers during the program



Distributing the pamphlets and flowers during the program

## Press Clippings (Day-2)

శనివారం, 10 మార్చి 2018 ఆంధ్రప్రభ

# హెల్మెట్ ధరిస్తేనే ప్రాణాలకు భద్రత : ఎస్సై

**మైలవరం, మార్చి 9 (ప్రభన్యూస్):** ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్‌ను ధరిస్తేనే ప్రాణాలకు భద్రత వుంటుందని ఎస్ఐ జి రామకృష్ణ సూచించారు. శుక్రవారం స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్పెషల్ క్యాంప్ రెండవ రోజులో భాగంగా హెల్మెట్ వినియోగం-రోడ్డు ప్రమాదాల నివారణ అనే అంశంపై గ్రామంలోని పుర వీధులలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ పెట్టుకోవటంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ప్రమాదాలు అనేవి అనుకోకుండా



**అవగాహన ర్యాలీలో ఎస్సై రామకృష్ణ , ప్రిన్సిపాల్ అప్పారావు, విద్యార్థులు**

జరుగుతుంటాయని అలాంటప్పుడు ప్రాణంమీదికి తెచ్చుకోవద్దని సూచించారు. వాహనాన్ని నడిపే వారు విధిగా హెల్మెట్‌ను ధరించాలని సూచించారు. ప్రిన్సిపాల్ డా. కె అప్పారావు మాట్లాడుతూ హెల్మెట్ ధరించి ప్రమాదాల నుండి రక్షణ పొందాలని అన్నారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం అధికారి పి అశోక్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు చేస్తూనే సమాజంలో జరుగుతున్న కొన్ని విషయాలపై, ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ర్యాలీ సందర్భంగా వాలంటీర్లు రోడ్డుపై వెళ్తున్న ద్విచక్ర వాహన దారులను ఆపి వారికి గులాబి పువ్వులు, కరపత్రాలు ఇచ్చి హెల్మెట్ ధరించి క్షేమంగా ఇళ్ళకు వెళ్ళాలని కోరారు. ఈ సందర్భంగా వాలంటీర్లు హెల్మెట్ యొక్క ఆవశ్యకతను వివరిస్తూ నినాదాలు చేసి చైతన్య పరిచారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ Sat, 10 March 2018
epaper.prabhanews.com//c/26954950

# ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

**ఎస్ఐ రామకృష్ణ**



**ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు**

**మైలవరం:** విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, హెల్మెట్ ధరిస్తే ప్రమాదాలు జరిగినపుడు వాహన చోదకులకు ప్రాణ రక్షణ ఉంటుందని ఎస్సై రామకృష్ణ తెలిపారు. లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో వాహన చోదకులకు హెల్మెట్ ధరించడం వలన కలిగే ఉపయోగాలు, వాహనాలు నడుపుతున్నపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శుక్రవారం అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించండి–ప్రాణ రక్షణ పొందండి అంటూ నినాదాలు చేస్తూ ప్రధాన రహదారుల్లో ర్యాలీ నిర్వహించారు. ఎస్సై రామకృష్ణ మాట్లాడుతూ నిబంధనలు ప్రకారం వాహనాలు నడపాలని, అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఎల్బీఆర్సీఈ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అప్పారావు, ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ అధికారి పి. అశోక్‌రెడ్డి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

**జాబ్‌మేళాలో విద్యార్థుల ప్రతిభ**

జాబ్ మేళాలో విద్యార్థులు ప్రతిభ కనబర్చి ఉద్యోగాలకు 19 మంది ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అప్పారావు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో గొల్లపూడిలో జాబ్ మేళా నిర్వహించగా తమ కళాశాలకు చెందిన ఎంబీఏ విద్యార్థులు 19 మంది ఎంపికయ్యారన్నారు. అలాగే కేఎల్ యూనివర్సిటీ బీ–క్విజ్ ఈవెంట్‌లో రూ.10వేలు నగదు బహుమతి పొందిన విద్యార్థిని, ఎంపికైన విద్యార్థులను, విభాగాధిపతి డాక్టర్ ఏ.ఆదిశేషారెడ్డిని అధ్యాపకులు అభినందించారు.

సాక్షి Sat, 10 March 2018
epaper.sakshi.com//c/26956153

**Day3: (10/03/2018) Saturday**
**Activity: Distribution of Exam Kit for X Class Students**

As part of NSS Special Camp, on Day3, LBRCE NSS Unit conducted the prestigious program of distribution of Exam Kit to Mylavaram Girls High School X class children's. In view of public exams, LBRCE NSS Volunteers distributed the exam. Dr.K.Appa Rao,Principal launched the program and addressed the X class students for better results.Mr.P.Ashok Reddy coordinated the event along with NSS Volunteers.Total 118 Exam kits are distributed under NSS Unit.

Smt.Sudha Rani, Incharge Head Mistress of the school and other teachers were attended and expressed their heartful happiness to the LBRCE principal and NSS Team for providing the exam kits.




Principal Dr.K.Appa Rao, NSS Program Officer Mr.P.Ashok Reddy distributing the Exam Kit to Student




Principal Dr.K.Appa Rao, NSS Program Officer Mr.P.Ashok Reddy distributing the Exam Kit to Student




School Students showing the Exam Kit




School Students showing the Exam Kit

**Day3 Press Clippings**

# విద్యార్థి దశ నుండే సేవాభావాన్ని అలవరచుకోవాలి



కిట్స్ పంపిణీ చేస్తున్న అప్పారావు

మైలవరం, మార్చి 10: విద్యార్థి దశ నుండే ప్రతి ఒక్కరూ సేవాభావాన్ని అలవరచుకోవాలని ఎల్బీఆర్సీఇ ప్రిన్సిపాల్ కె అప్పారావు అన్నారు. కళాశాలలోని ఎన్ఎస్ఎస్ యూనిట్ స్పెషల్ క్యాంపులో భాగంగా మూడో రోజైన శనివారం వాలంటీర్లంతా స్వచ్ఛందంగా పదో తరగతి విద్యార్థులకు పరీక్షల కిట్‌లు బహూకరించారు. స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే స్వచ్ఛందంగా సేవా కార్యక్రమాలకు ముందుకు రావాలన్నారు. తమ కళాశాల వాలంటీర్లు ఈ విషయంలో ముందుండటం హర్షణీయమన్నారు. ప్రోగ్రాం ఆఫీసర్ అశోకరెడ్డి మాట్లాడుతూ తమ యూనిట్ ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే మైలవరం పొందుగలలోని సుమారు 132 మంది విద్యార్థినీ, విద్యార్థులకు సుమారు ఆరు వేల రూపాయల విలువైన పరీక్ష కిట్‌లను అందించినట్లు తెలిపారు. ఈ కిట్‌లో పరీక్ష ప్యాడ్, పెన్నులు, పెన్సిల్స్, స్కేల్, కంపాస్ వంటి సామాగ్రి ఉంటాయని తెలిపారు. స్వచ్ఛందంగా విద్యార్థినులకు పరీక్ష కిట్‌లు బహూకరించిన వాలంటీర్లను పలువురు అభినందించారు. స్కూల్ ఇన్‌చార్జ్ హెచ్ఎం సుధారాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సేవా భావాన్ని పెంపొందించుకోవాలి



పరీక్ష కిట్లు పంపిణీ చేస్తున్న ప్రిన్సిపాల్ అప్పారావు

మైలవరం: సమాజంలో ప్రతి ఒక్కరూ సేవాభావాన్ని పెంపొందించుకోవాలని లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అప్పారావు తెలిపారు. కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఇంజినీరింగ్ విద్యార్థుల సౌజన్యంతో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల్లో పదవ తరగతి విద్యార్థినులకు విద్యోపకరణాలు శనివారం పంపిణీ చేశారు. విద్యార్థి దశ నుంచే సేవా కార్యక్రమాలకు ముందుకు రావడం సంతోషకరమని, ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని పెంపొందించే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి పి. అశోక్‌రెడ్డి, పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం ఎస్. సుధారాణి, స్కూల్ సిబ్బంది కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యోపకరణాల పంపిణీ

**జి.కొండూరు:** కోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు విద్యోపకరణాలను గ్రామ మాజీ సర్పంచ్ వీరంకి వెంకట నర్సింహారావు శనివారం అందజేశారు. పాఠశాల స్థలదాత కొడాలి సావిత్రమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాక్షి Sun, 11 March 2018
epaper.sakshi.com//c/26953179

**Day4: (11/03/2018) Sunday**

**Activity: Pulse Polio Immunization Program-Phase2**

As part of NSS Special Camp, on Day4 LBRCE NSS Volunteers rendered their services at various places of Mylavaram and Pondugala as part of Pulse Polio Immunization Program-Phase2 which is conducted byA.P.Govt.NSS volunteers contributed their services along with angan wadi team.
All student volunteers actively participated in the camp, under the watchful supervision of the College NSS Coordinator, Mr. P.Ashok Reddy and Departmental coordinators.



NSS volunteers vaccinating the children



Angan Vadi Team vaccinating the children



NSS Volunteers and Angan vadi Team during the Camp



NSS Volunteer marking the children during pulse polio program

Press Clippings:

మైలవరం :

చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి ప్రాణాంతక వ్యాధుల నుంచి చిన్నారులను కాపాడాలని లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అప్పారావు తెలిపారు. గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో కళాశాల ప్రోగ్రామ్ అధికారి పి. అశోక్‌రెడ్డి నేతృత్వంలో 50 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొని సేవలందించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పోలియో నిర్మూలనకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా తరలిరావాలని కోరారు. ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కేంద్రంలో ఉపసర్పంచ్ షెహనాబేగం, ఎంపీటీసీ సభ్యుడు షేక్ రహీమ్ చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఆరోగ్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

సాక్షి Mon, 12 March 2018
epaper.sakshi.com//c/26953070

## మైలవరంలో..

**మైలవరం:** విద్యార్థి దశ నుంచే సేవా భావాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చు కోవాలని ఎల్‌బీఆర్‌సీఈ కళాశాల ప్రిన్సిపాల్ కె అప్పారావు అన్నారు. ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు నాల్గవ రోజు ఆదివారం మైలవరం లోని పలు పల్స్ పోలియో బూత్‌లో రెండవ విడత పల్స్ పోలియో వ్యాక్సిన్ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ పి అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో 50 మంది ఎన్ఎస్ఎస్ విద్యార్థులు వాలంటీరులుగా పాల్గొని సేవలందించారన్నారు.

**Day5: (12/03/2018) Monday**

**Activity: Cultural Programs to MPUP School Children's-Pondugala**

As a part of NSS Special Camp, LBRCE NSS Unit Conducted Game & Sports and various Cultural Programs for School Children of MPUP and Distributed Prizes to each and every child. To motivate the school children and encourage the talents of children NSS Unit came forward. The whole prizes were sponsored by NSS Student Volunteers of our college.NSS Unit appreciates the team of Volunteers for contributing to this good cause.Mr.P.Ashok Reddy , NSS Programme Officer supervised the event.



MPUP School Children's participating in the sports events



MPUP School Children's participating in the sports events




MPUP School Children's participating in the cultural events




MPUP School Children's participating in the cultural events




## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

పొందుగల(మైలవరం): విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అప్పారావు తెలిపారు. మండలంలోని పొందుగల ఎంపీయూపీ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా విద్యార్థులకు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు సోమవారం నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల మానసిక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి పి.అశోక్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తరగతి గదులకు పరిమితం కాకుండా అన్ని అంశాల్లో రాణించాలన్నారు. వివిధ రంగాల్లో నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాక్షి Tue, 13 March 2018
epaper.sakshi.com//c/26984549

**Day5 Press Clippings:**

మంగళవారం, 13 మార్చి 2018, కృష్ణా ఆంధ్రభూమి

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

మైలవరం, మార్చి 12: విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు, సహ విద్యా కార్యక్రమాలలో రాణించాలని ఎల్బీఆర్సీఇ ప్రిన్సిపాల్ కె అప్పారావు అ న్నారు. కళాశాలలోని ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జరుగుతున్న స్పెషల్ క్యాంప్‌లో భాగంగా ఐదవ రోజైన సోమవారం మండలంలోని పొందుగల ఎంపియుపి స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులకు సహ విద్యా కార్యక్రమాలు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈసందర్భంగా అప్పారావు మాట్లాడుతూ క్రీడలు మానశిక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు. శారీరకంగా, మానశికంగా ఉల్లాసంగా ఉండేందుకు క్రీడలు ఉపయోగపడతాయన్నారు. సహవిద్యా కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో ఉన్న ప్రతిభా పాటవాలను వెలికి తీయవచ్చని తెలిపారు. ప్రోగ్రాం ఆఫీసర్ పి అశోక్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు తరగతి గదులకు పరిమితం కాకుండా అన్ని అంశాలలో రాణించాలని అందుకు స్కూల్ స్థాయిలో చక్కని ప్రణాళికలను ఏర్పాటు చేసుకుని సహ విద్యా కార్యక్రమాలలో నిష్ణాతులు కావాలన్నారు. ఈసందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులకు స్వచ్ఛభారత్, గ్రామీణ విద్యా వికాసం అనే అంశాలపై రాతపరీక్ష, పెయింటింగ్, ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన వారికి బహుమతులు ముగింపు కార్యక్రమం రోజున అందించనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, స్కూల్ సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



సాంస్కృతిక కార్యక్రమాల్లో చిన్నారులు



# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థినులు

మైలవరం, మార్చి 12 (ప్రభన్యూస్): విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సహవిద్య కార్యక్రమాలలో రాణించినట్లయితే మంచి భవిష్యత్తు వుంటుందని స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. కె అప్పారావు అన్నారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ స్పెషల్ క్యాంప్ ఐదవ రోజు కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని పొందుగల ఎంపీయూపీ ఉన్నత పాఠశాలలో సహవిద్య, సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై డా. అప్పారావు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయని అన్నారు.సహవిద్య కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో ప్రతిభాపాటవాలు వెలుగులోకి వస్తాయని అన్నారు. కళాశాల జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి అశోక్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తరగతి గదులకే పరిమితం కాకుండా వివిధ అంశాలలో రాణించాలని సూచించారు. ఈ సందర్భంగా స్వచ్ఛభారత్, గ్రామీణ విద్యావికాసం అంశాలపై వ్రాత పరీక్ష, పెయింటింగ్, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి పోటీల్లో గెలుపొందిన వారికి బుధవారం ముగింపు రోజున బహుమతులు అందజేయటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ Tue, 13 March 2018
epaper.prabhanews.com//c/26984776

**Day6: (11/03/2018) Tuesday**

**Activity: Orthopedic Camp at Ananthavaram , Pondugala Villages**

As part of NSS Special Camp Day 6, conducted a Orthopedic camp in association with Sowjanya Hospitals, Vijayawada. Dr.A.Suryanarayana Rao-Senior Orthopedic Surgeon (Sowjanya Hosiptals-Vja) was the doctor a, inspected the patients and distributed medicines freely. He advised the patients regarding orthopedic issues and the recovery measures.Dr.K.Appa Rao, Principal inspected the program and appreciated the doctor’s team.The team of student and faculty volunteers provided good facilitation services during the camp.Mr.P.Ashok Reddy, NSS Programme Officer coordinated the event.120 Members are benefited the camp.



Doctor’s treating patients




Attendees of Old Age Patients for the Medical Camp



Dr.K.Appa Rao, Principal inspecting the medical camp as NSS Program Officer looks on…




Doctor observing the old age patient

**Day6 Press Clippings:**

బుధవారం, 14 మార్చి 2018 ఆంధ్రప్రభ

# ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు అవసరం : అప్పారావు

**మైలవరం, మార్చి 13 (ప్రభ న్యూస్) :** ప్రతి ఒక్కరికీ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు ఎంతైనా అవసరమని స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె అప్పారావు పేర్కొన్నారు. మంగళవారం కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్పెషల్ క్యాంప్ లో భాగంగా 6వ రోజున మండలంలోని పొందుగల గ్రామ పరిధి లోని అనంతవరంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని ప్రిన్సిపాల్ అప్పారావు ప్రారంభించారు. ఈ శిబిరంలో ఎముకలు, కీళ్ళు, సంబంధిత భాగాలకు చెందిన వైద్యులు ఎ సూర్యనారాయణరావు రోగులను పరీక్షించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ క్యాంపులో భాగంగా విద్యార్థులు గ్రామంలో చేపట్టిన సర్వేలో ప్రజలు ఎక్కువగా మోకాళ్ళు, మోచేతులు, కీళ్ళ నొప్పులతో బాధపడుతున్నారని తేలిందన్నారు. స్త్రీ, పురుషులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని వయస్సు మీదపడిన వారు ప్రతి ఆరు మాసాలకొకసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వైద్యులు సూర్యనారాయణరావు మాట్లాడుతూ ఆరోగ్యంగా వుండటానికి ఆహార నియమాలు తప్పనిసరిగా పాటించాలని, ఎముకలు అరగకుండా తగుజాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా కాల్షియం వుండే ఆహారాలు తీసుకుంటే సమస్యలు ఉత్పన్నం కావన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బి రాజారావు, ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం అధికారి పి అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.



రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

ఆంధ్రప్రభ Wed, 14 March 2018 epaper.prabhanews.com//c/27023836

బుధవారం, 14 మార్చి 2018, కృష్ణా



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు

# ఆరోగ్యమే మహాభాగ్యం

మైలవరం, మార్చి 13: ఆరోగ్యమే మహాభాగ్యమని ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ ఎ సూర్యనారాయణ రావు అన్నారు. స్థానిక ఎల్బీఆర్సీఇ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపులో భాగంగా మండలంలోని పొందుగలలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా ఎముకలు, కీళ్ళ వ్యాధులకు సంబంధించిన ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మట్లాడుతూ వలంటీర్లు గ్రామంలో ఇంటింటికీ తిరిగి సర్వే నిర్వహించి ఎక్కువ మంది కీళ్ళ వ్యాధులకు సంబంధించిన వారు ఉన్నట్లు గుర్తించారని అందుకే ఈ శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఎముకలు, కీళ్ళు పటిష్టంగా ఉండటానికి అవసరమైన క్యాల్షియం ఎలా సంపాదించుకోవాలో సూచించారు. ప్రిన్సిపాల్ కె అప్పారావు మాట్లాడుతూ ఎముకలు, కీళ్ళకు సంబంధించిన ఇబ్బందులుంటే వైద్యులను వెంటనే సంప్రదించాలని సూచించారు. తమ వలంటీర్ల ద్వారా ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయుటం అభినందనీయమన్నారు. అనంతరం నిర్వహించిన వైద్య శిబిరంలో 60 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ బి రాజారావు, వైద్య బృందం, ప్రోగ్రాం ఆఫీసర్ అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

# వైద్య శిబిరానికి స్పందన



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు

పొందుగల(మైలవరం): ఆరోగ్యమే మహాభాగ్యమని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని విజయవాడ సౌజన్య ఆర్థోపెడిక్ ఆస్పత్రి వైద్యుడు ఏ. సూర్యనారాయణరావు తెలిపారు. లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో కళాశాల దత్తత గ్రామం పొందుగలలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరంలో భాగంగా ఆరో రోజు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ అధికారి పి.అశోక్‌రెడ్డి, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సాక్షి Wed, 14 March 2018 epaper.sakshi.com//c/27023738

**Day 7 : (14/03/2018) Wednesday**

**Activity: 1.Pediatric Camp for MPUP School Children's**

**2. Distribution of Prizes to MPUP School Children's**

As part of NSS Special Camp, on Day 7, the NSS Unit conducted a Medical Camp for School Children of MPUP, Ananthavaram. Dr.N.Sararth Chandra,.Doctor, Govt. Hospital, Mylavaram conducted health check up of the school children and advised them about the precautionary measures to be taken during summer. 90 children are benefited in the camp.

Valedictory function was conducted at MPUP School and highlighted the service motto of the NSS services as well as the action plan.

Dr.K.Appa Rao, the Principal and Mr.P.ashok Reddy,NSS Programme Officer attended the valedictory function as the chief guest and lauded the efforts of the college NSS unit. Volunteers expressed their views and experiences of the week-long camp. T hey promised even better action in the future events .Finally, the villagers and school teachers and children expressed their satisfaction with the programs that were conducted. Smt.Visala, H.M of the school expressed thanks to the college Management and the entire NSS team for their service motto. All student volunteers actively participated in the camp, under the watchful supervision of the College NSS Coordinator, Mr. P.Ashok Reddy and Departmental coordinators.



The Doctor in action at the medical camp





The Doctor in action at the medical camp




Principal Dr.K.Appa Rao, NSS Programme Officer Mr.P.Ashok Reddy inspecting the Program



NSS Student Volunteers serving food to school children




NSS Volunteers posing with Dr,K.Appa Rao, Principal and P.Ashok Reddy,NSS Programme Officer


**Day7 Press Clippings:**



## ఘనంగా ముగిసిన ఎన్ఎస్ఎస్ శిబిరం

మైలవరం, మార్చి 14: స్థానిక ఎల్బీఆర్సీఇలో గత వారం రోజులుగా మండలంలోని పొందుగలలో జరుగుతున్న ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు శిబిరం బుధవారంతో ఘనంగా ముగిసింది. పొందుగల శివారు అనంతవరం ఎంపియుపి స్కూల్‌లో జరిగిన ముగింపు కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులకు, అంగన్‌వాడీ విద్యార్థినీ, విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వైద్యాధికారి డాక్టర్ ఎన్ శరత్‌చంద్ర మాట్లాడుతూ పరిశుభ్రంగా ఉంటూ పౌష్టికాహారం తీసుకుంటే రోగాలు దరి చేరవన్నారు. ఈసందర్భంగా 90 మంది పిల్లలను పరీక్షించి వారికి అవసరమైన మందులను ఉచితంగా అందించారు. ప్రిన్సిపాల్ కె అప్పారావు మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు తరగతి గదులకు పరిమితం కాకుండా సేవాగుణాన్ని అలవరచుకోవాలన్నారు. ప్రోగ్రాం అధికారి పి అశోక్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలను అన్ని విధాలుగా చైతన్యం చేసే విషయంలో తమ వాలంటీర్లు ఎల్లప్పుడూ ముందుంటారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బి రాజారావు పాల్గొన్నారు.

వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం



## ముగిసిన ఎన్ఎస్ఎస్ శిబిరం

మైలవరం, మార్చి 14 : ఎల్బీఆర్ సీఈ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో వారం రోజుల నుంచి పొందుగలలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం బుధవారంతో ముగిసింది. చివరిరోజు పొందుగల శివారు అనంతవరం ఎంపీయూపీ స్కూల్ విద్యార్థులకు, అంగన్‌వాడీ విద్యార్థులకు వైద్యశిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మైలవరం ప్రభుత్వ వైద్యశాల చిన్నపిల్లల వైద్య నిపుణులు శరత్‌చంద్ర హాజరై మాట్లాడుతూ పరిశుభ్రంగా ఉంటూ, పౌష్టికాహారం తీసుకొంటే రోగాలు దరిచేరవన్నారు. 90 మంది పిల్లలను పరీక్షించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాంఅధికారి అశోక్‌రెడ్డి మాట్లాడుతూ తమ యూనిట్ ఆధ్వర్యంలో ప్రజలను చైతన్యపరిచేలా అవగాహన సదస్సులు, వివిధ వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు.

ఆంధ్రజ్యోతి Thu, 15 March 20
epaper.andhrajyo

**Mr.P.Ashok Reddy** **Dr.K.Appa Rao**
**NSS Programme Officer** **Principal**